II OM II



# భారత్ స్వాభిమాన్

(అందరి సమృద్ధి, అందరి గౌరవం)

## మౌలిక భావన

దేశంలోని కోటానుకోట్ల భారతీయులు అనగా సమస్త సోదరీ సోదరులు, మాతలు, పుత్రికలు, వయోవృద్ధులు, అన్ని మతాలు, కులాలు, ప్రాంతలవారు మన స్వజనులే. ఈ దేశవాసులందరి ఆరోగ్యం, సుఖ సంపదలు, గౌరవం, స్వాభిమానం, స్వాతంత్ర్యాల కోసం పాటుపడటం మన నైతిక, సామజిక, ఆధ్యాత్మిక, జాతీయ బాధ్యతగా లేదా విధిగా భావిస్తాం. భారత్ స్వాభిమాన్ ఉద్యమం విధానాలన్ని ఈ మౌలిక భావాన్ని కేంద్రంగా ఉంచుకొని రూపొందిచడం జరిగింది. ఈ మిషన్ ముఖ్య ఆశయం, అంతిమ ఆశయం దేశానికి, దేశవాసులకి నిస్వార్థభావంతో అన్ని విధాలుగా ప్రయోజనం కల్పించటమునూ, వారి సేవచేయటమూనూ.

## ముఖ్య సిద్ధాంతం

భారత్ స్వాభిమాన్ ఉద్యమంలో పాల్గొంటున్న అందరు సోదరీ సోదరులకు వ్యక్తిగత, కుటుంబపర, వృత్తిపర, సామాజిక, జాతీయ జీవితాలకు సంబంధించి మూడు ముఖ్య నిబంధనలు లేక సిద్ధాంతాలు తప్పనిసరి. సంపూర్ణ పవిత్రత, సంపూర్ణ భారతీయత, సంపూర్ణ క్రమశిక్షణ.

1. సంపూర్ణ పవిత్రత అంటే ముఖ్యంగా వ్యక్తిగత, సార్వజనిక జీవితంలో ఆర్థికంగా, చరిత్రపరంగా పవిత్రంగా ఉండడం. ఈ ఉద్యమంలో పాల్గొనే సోదరిసోదరులందరూ ఈ రెండు పవిత్రతలకు తమ జీవితంలో అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలి. ఈ రెండు నిబంధనలను లేదా సిద్ధాంతాలను ఎవరు దృఢంగా పాటించరో ఈ ఉద్యమంతో వాళ్ళ సంబంధం స్వతహాగా విచ్ఛిన్నమౌతుంది లేదా విచ్ఛిన్నమైనట్టుగా భావించడం జరుగుతుంది.

2. సంపూర్ణ భారతీయత అంటే ఈ ఉద్యమంలో పాల్గొంటున్న కార్యకర్తలందరూ తమ జీవితంలో స్వదేశీ సిద్ధాంతానికి పూర్తిగా కట్టుబడి ఉంటారు. శూన్యాంశ సాంకేతిక పరిజ్ఞానంతో చేసిన విదేశీ వస్తువులన్నింటినీ మనం సంపూర్ణంగా బహిష్కరిస్తాం. మన వ్యక్తిగత, సార్వజనిక జాతీయ జీవితాలలో ప్రతి రంగంలో మనం భారత్‌కు, భారతీయతకు సర్వోచ్చ స్థానం ఇస్తాం. స్వదేశీ అంటే వస్త్రాలు లేక వస్తువులే కాదు, ఇది సంపూర్ణ జీవిత దర్శనానికి సంబంధించింది. భారతదేశం ఆత్మ, భారతీయ జ్ఞానం, విజ్ఞానం, కళలు, సంస్కృతి, చేతిపనులు, సాహిత్యం, సంప్రదాయాల ప్రసక్తి ఎక్కడ వస్తుందో, అక్కడ భారతీయత, స్వదేశీ సిద్ధాంతాల ప్రసక్తి కూడా వాటితో ముడిపడి ఉంటుంది. భారతీయ భాష, భూష(వేషధారణ), బేషజం (ఔషధులు) భోజన-భజన(సంగీతం), భావంపట్ల మనం నూటికి నూరు పాళ్ళు నిబద్ధతతో ఉంటాం.

మనం ప్రధమంగా భారతీయులం. ఆ తర్వాతే హిందువులం, మహామ్మదీయులం, సిక్ఖులం, క్రైస్తవులం లేదా ఇతర మతస్థులం. మన జీవితంలో జాతిభాషకే ప్రాధాన్యత ఉంటుంది. అనగా ప్రతి రంగంలో జాతి శ్రేయస్సుకే సర్వోపరి స్థానం ఉంటుంది.

3. సంపూర్ణ సంఘటిత క్రమశిక్షణ అంటే మనం మన భారతీయ సంస్కృతికి అనుగుణంగా కృతనిశ్చయంతో **సంగచ్ఛధ్వం సంవదధ్వం సం వో మనాంసి జానతామ్** అనే సూత్రన్ని పాటిస్తాం. సంపూర్ణ స్వేచ్ఛతో, సంపూర్ణ సమర్థతతో తమ రంగంలో తమ విధిని నిర్వర్తిస్తాం. సాధకుడిగా, యోగిగా, యోధుడిగా ఎవరి పాత్రను వారు పోషిస్తూ మనం స్వధర్మాన్ని, జాతిధర్మాన్ని పూర్తి నిజాయితీతో నిర్వహిస్తాం. దాంతోపాటు సంస్థాన్ లేక ప్రధాన కార్యాలయం నుంచి వచ్చిన ఉత్తర్వులను కూడా నిష్ఠగల సైనికులుగా పాటిస్తాం.

ప్రధాన కార్యలయం ఆహ్వానించినప్పుడు క్రమశిక్షణాయుతంగా, హుందాగా యావత్ శక్తితో సంఘటితమై సమిష్టిగా పని చేస్తాం. సమైక్యత లేనిదే విజయం సాధించలేం. సంఖ్యలో నామమాత్రంగా ఉన్న ఆంగ్లేయులు సంఘటితమై, సంపూర్ణ ప్రపంచంపై రాజ్యంచేయగలిగినప్పుడు భారతీయులమంతా, సంఘటితమై భారత్‌ను ప్రపంచంలో సాటిలేని మహాశక్తిగా మార్చలేమా ? కొద్దిమంది సంఘటితమై దేశాన్ని కొల్లగొడుతున్నప్పుడు మనమంతా సంఘటితమై దేశాన్ని ఈ దోపిడినుండి రక్షించలేమా ? మనం భారత్‌లో సాగుతున్న అవినీతిమయమైన వ్యవస్థని నిశ్చయంగా మారుస్తాం. అవినీతిని అంతమొందించి భారత్‌ను సంఘటిత క్రమశిక్షణ ద్వారా శక్తిసంపన్నమైన జాతిగా తీర్చిదిద్దుతాం.

## లక్ష్యాలు

భారత్ స్వాభిమాన్ ఉద్యమానికి మూడు ముఖ్య లక్ష్యాలు ఉన్నాయి.

1. ఇప్పుడు అమలులోనున్న సమస్త ఆంగ్లేయ విధానాలను, వ్యవస్థలను జాతిప్రయోజనాలకు అనుగుణంగా మార్చడం.

2. అవినీతినిర్మూలన, క్రింద ప్రప్రథమంగా అవినీతి మార్గంగా దొపిడీ అయిన దాదాపు 100 లక్షల కోట్ల రూపాయల సోమ్మును తిరిగి మన దేశానికి రప్పించడం.

3. నిరుద్యోగిత, పేదరికం, ఆకలి, అభావలనుంచి విముక్తి కలిగించి ఆరోగ్యం, సమృద్ధి, సంస్కారాలతో విలసిల్లే శక్తిమంతమైన భారత్‌ను నిర్మించడం.

## అనివార్య చర్యలు

జాతిశ్రేయస్సుకోసం అందరి సమృద్ధి, అందరి గౌరవం సాధించడానికీ సంపూర్ణ స్వేచ్ఛతో జీవించటానికీ, దేశంలో వ్యవస్థలను సరిగ్గా నిర్వహించడానికీ ఆంగ్లేయులు ప్రవేశపెట్టిన ప్రస్తుత విధానాలను, చట్టాలను మార్చాలి.

1. ప్రస్తుత చట్టాలను, విధానాలను, వ్యవస్థలను మార్చి వాటి స్థానంలో నూతన స్వదేశీ విధానాలను, చట్టాలను ప్రవేశపెట్టడానికి లోక్‌సభలో మెజారిటీ అవసరం ఉంటుంది. మరి మెజారిటీ సాధించడానికి ప్రజాస్వామ్యంలో ఓట్లు కావాలిగా !

2. ఓట్లకోసం మనం జన జాగృతి ఉద్యమం నిర్వహించాలి. యోగ, స్వాభిమాన్ ఉద్యమాలను దేశంలో ప్రతి గ్రామం, ప్రతి ఇంటికి చేర్చాలి. మిషన్ 2014 కోసం భారతవాసులందరిని సంఘటితం చేయాలి.

3. సంపూర్ణ దేశాన్ని సంఘటితం చేయడానకి ప్రతి జిల్లానుండి ఒకటి నుంచి రెండు వేల మంది విశిష్ట సభ్యులను, 10-12 వేల కార్యకర్త సభ్యులను చేర్చుకోవాలి.

## భారత్ స్వాభిమాన్ ముఖ్య విధానాలు లేక వ్యవస్థా పరివర్తన సంక్షిప్త స్వరూపము

భారత్‌ను అవిద్య, నిరుద్యోగిత, రోగాలు, పేదరికం, ఆకలి, అభావం, దోపిడి, అభద్రత, అన్యాయం, ఆర్థిక దాస్యం నుంచి విముక్తి కలిగించడానికీ, దుర్దశ, దయనీయ స్థితులను తొలగించడానికీ భారత్‌లో ప్రస్తుతం అమలులోనున్న విధానాలలో, వ్యవస్థలలో ఆమూలాగ్రం పరివర్తన తేవాలి. ఆ వ్యవస్థలు - విద్యా, చికిత్సా, శాసన, ఆర్థిక, వ్యవసాయం.

## (అ) విద్యా వ్యవస్థ

1. నైతిక విలువల ఆధారంగా సంస్కరణలు తేవాలి. దాంతో బాటు భారతీయ భాషల్లో కూడా సంపూర్ణ విద్యావ్యవస్థను రుపొందించాలి. నిర్వహణ, చికిత్స, పరిపాలన మొదలగు అన్ని విషయాలలో విద్యాబోధన జాతీయ భాష లేదా ప్రాంతీయ భాషల్లో జరగాలి. ఈ సంపూర్ణ వ్యవస్థను మనం సమయబద్ధమైన పద్ధతిలో అమలు చేస్తాం.

2. పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాల స్థాయిలలో విద్యాభోదనతో బాటు యోగవిద్యను కూడా పాఠ్యక్రమాలలో చేర్చాలి. దీనివలన బాల్యం, యవ్వనం భద్రంగా ఉండడమేగాక శారీరకంగా, మానసికంగా, భౌద్ధికంగా, చరిత్రపరంగా విధ్యార్థులు అభివృద్ధి చెందుతారు. ఇది యువతీ యువకులను మత్తుపదార్థల అలవాటు, కామం, హింస, ఇతర నేరాలనుంచి కాపాడి వాళ్ళను ఆదర్శ పౌరులుగా రుపొందించడానికి దారితీస్తుంది.

3. మనం విధ్యాబోధన యొక్క వ్యాపారీకరణను అరికట్టి, పేద, గొప్ప, అన్ని వర్గాలు, కులాలు, మతాల వారికి విద్యనభ్యసించే హక్కును కల్పిస్తాం. అవిద్య, అభావమే మన దేశంలోని పేదరికం, అశుభ్రత, ఆకలి, దోపిడి, అన్యాయం, నిరుద్యోగిత, జనాభావృద్ధి మొదలగు సమస్యలకు మూలకారణం.

4. మెకాలే నెలకొల్పిన ప్రస్తుత విద్యావ్యవస్థ భారతీయుల స్వాభిమానాన్ని, ఆత్మ గౌరవాన్ని అణిచివేయడానికి, మన పిల్లలు నైతికంగానూ, చరిత్రపరంగానూ పతనం కావడానికి రుపొందించబడింది. ఈ వ్యవస్థలో మన పూర్వీకుల జ్ఞానం, జీవితం, చరిత్రలకు సంబంధించి ఒక పన్నాగం ప్రకారం అసత్యమైన, నిరాధారమైన, అవమానకరమైన, కల్పితమైన విషయాలు భోధించడం జరిగింది. ప్రతి విషయంలో, పాశ్చాత్యులు అనగా ఆంగ్లేయుల ఆలోచనలను, దర్శనాన్ని, సంస్కృతిని మనం ఉత్కృష్టంగా భావించి మన పూర్వీకులను ద్వేషించడం మొదలుపెట్టాం. స్వాతంత్ర్యం వచ్చిన 63 ఏళ్ల తర్వాత కూడా ఈ అవమానకరమైన, ఘోరమైన కుట్ర మన విద్యారంగానికి కళంకంగా కొనసాగుతోంది. మనం ఈ కుట్రని అంతమొందించి సంపూర్ణ విద్యావ్యవస్థను భారతీయకరిద్దాం లేదా స్వదేశీకరిద్దాం.

5. సంపూర్ణ దేశవాసులు సమానంగా ప్రాథమిక, ఉన్నత విద్యలను అభ్యసించే వీలుగా ప్రతి గ్రామంలో ఉచ్చశ్రేణి అత్యాధునిక పాఠశాల, ప్రతి జిల్లాలో కనీసం ఒక విశ్వవిద్యాలయం మనం నెలకొల్పాలి.

ఈ విధంగా దేశంలో దాదాపు ఆరు లక్షల ఉచ్చశ్రేణి పాఠశాలలు, కనీసం 600 ఉచ్చశ్రేణి విశ్వవిద్యాలయాలు నెలకొల్పుతాం.

విద్యతోపాటు శరీరం, ప్రకృతి, సమాజానికి సంభందించి వేర్వేరు విషయాలలో పరిశోధన ప్రక్రియకు అత్యధిక ప్రాధాన్యతనిద్దాం. భారత్‌లోని ప్రతిభ, మూలధనం(కాపిటల్), ప్రతిష్ఠలను మనం కాపాడుదాం. వాటిని గౌరవిద్దాం. అప్పుడే వీటి పలయనాన్ని నిలపగలిగి, శక్తిమంతమైన భారత్‌ను నిర్మాణం చేయగలుగుతాం.

## (ఆ) చికిత్సా విధానం లేక వ్యవస్థ

1. దేశంలో 90 నుంచి 99 శాతం రోగాలకు మనం సాంప్రదాయిక పద్ధతులలో చికిత్స చేస్తాం. శస్త్ర చికిత్స లేదా అత్యవసర చికిత్స చేసే అవసరం వచ్చినప్పుడే విదేశీ చికిత్సా పద్ధతులను అవలంబిస్తాం. మనం అల్లోపథీ యొక్క ప్రాణరక్షక ఔషధాలకు లేదా ఆధునిక చికిత్సా శాస్త్రంలోని పరిశోధనా ప్రక్రియలకు వ్యతిరేకులం కాదు. స్వదేశీ పద్ధతులలో చేసిన చికిత్స నిలకడగా, చవకగా, సులువుగా, లోపరహితంగా, సహజంగా, సర్వాంగీణంగా, సంపూర్ణంగా, శాస్త్రీయంగా ఉంటుంది. అంతేకాక దీనివలన మనం దేశం నుంచి దోపిడి అవుతున్న లక్షల కోట్ల రూపాయలధనం ఆదా అవుతుంది. అలాగే విదేశీ ఔషధాలు సృష్టించే అపాయకరమైన దుష్ప్రభావం నుంచి కూడా మన ప్రజలను కాపాడగలుగుతాం.

2. యోగ, ఆయుర్వేదం, ప్రాకృతిక చికత్స, సిద్ధా, యునాని మొదలగు భారతీయ చికిత్సా పద్ధతులపై శాస్త్రీయ పరిశోధనలు నిర్వహించుదాం. క్లినికల్ కంట్రోల్, ట్రయల్ మరియు జేనిటిక్స్ రిసర్చ్ చేపట్టడానికి మనం భారత్‌లో ప్రథమ శ్రేణి పరిశోధనా సంస్థలను, అత్యాధునిక చికిత్సా విశ్వవిద్యాలయాలను నెలకొల్పుదాం.

   దీనివలన ఒకవైపు మనం దేశంలో ప్రతి ఏటా జరుగుతున్న 7 లక్షల కోట్ల రూపాయల దోపిడిని అరికట్టగలుగుతాం. రెండోవైపు చికిత్స లేకుండా ఉండిపోయే 70 కోట్లకు పైగా జనానికి ఆరోగ్య సాధనాలను చేకూర్చగాలుగుతాం.

3. ఔషధ రంగంలో ప్రపంచంలో దాదాపు 50 లక్షల కోట్ల రూపాయలకు మించి జరిగే వ్యాపారంలో భారత్ భాగస్వామ్యాన్ని పెంపొందిస్తాం. ఆ విధంగా కనీసం 10 నుంచి 20 లక్షల కోట్ల రూపాయల ధనాన్ని విదేశాల నుంచి సేకరించగలుగుతాం. మన దురదృష్టం వలన స్వాతంత్ర్యానికి 63 ఏళ్ళ తరువాత కూడా మనం ఒక మందుకు కూడా పేటెంటు తీసుకోలేకపోయాం. మనం మూలికలు, యోగ, ఆయుర్వేదం చికిత్సా పద్ధతులలో పరిశోధనలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి చికిత్సా జగతిలో భారత్‌కు అత్యంత గౌరవనీయస్థానం కల్పిస్తాం.

## (ఇ) శాసన వ్యవస్థ

1. ఆంగ్లేయులు దేశాన్ని కొల్లగొట్టడానికీ, శతాబ్దాలుగా మనను బానిసలుగా ఉంచడానికీ రుపొందించిన 34,735 చట్టాలను వెంటనే రద్దు చేసి దేశవాసులందరికి సామాజిక భద్రత, న్యాయం కల్పించడానికి కొత్తచట్టాలు రూపోందించాలి.

2. అవినీతిపరులు, బలాత్కారాలు చేసేవారు, తీవ్రవాదులు, కల్తిచేసేవాళ్ళు, విషపూరిత కాలుష్యం వ్యాపింప చేసేవారికి మరణశిక్ష లేదా యావజ్జీవ కారాగార శిక్షవంటి కఠిన శిక్షలు విధించడానికి వీలుగా చట్టాలు రూపోందించాలి. అంతేకాక ఇటువంటి క్రూరులైన నేరస్థులకు శిక్ష విధించడంలో జాప్యం జరగకుండా 2-3 నెలల్లో విచారణ జరిపి, శిక్షవిధింపు ప్రక్రియ పూర్తి చేయడానికి జిల్లా లేక రాష్ట్ర స్థాయిలలో ప్రత్యేక న్యాయస్థానాలను నెలకొల్పాలి.

3. అనివార్య వోటింగ్ చట్టాన్ని రూపొందించి అధికారవర్గంపై ప్రజల అదుపు సంపూర్ణంగా ఉండేలా చూస్తాం. అధికారవర్గం నిర్దాక్షిణ్యంగా ప్రవర్తించకుండా అది బాధ్యతయుతంగా మారెలా చూస్తాం. అనివార్య వోటింగ్ వలన రాజకీయాల అపరాధీకరణ, రాజకీయ పతనానికి అడ్డుకట్టపడుతుంది.

4. ఇప్పుడు కొనసాగుతున్న 64 ప్రత్యక్ష పన్నులు, పరోక్ష పన్నులను రద్దు చేసి కేవలం ఒకే ఒక పన్ను అంటే రెండు శాతం పన్ను విధిస్తాం. దీని వలన దేశంలో సుఖ సంతోషాలు, సంపదలు, వనరులు వృద్ధి చెంది ప్రజలు సంపన్నులు అవుతారు. దేశంలో పేదరికం, అధిక ధరల సమస్య ఒకేసారి సమసిపోతాయి.

5. పార్లమెంట్‌లో చట్టం అమోదింపచేసి పెద్దనోట్ల ముద్రణ నిలిపివేయాలి. అంతేకాక, ఇదివరకు ముద్రితమైన పెద్దనోట్లను ఉపసంహరించే ఏర్పాటు కూడా చేయాలి. పెద్దనోట్ల ముద్రణ నిలిపివేస్తే చిన్న నోట్లు అనగా 10 లేదా 20 లేదా 50 రూపాయల కరెన్సీ నోట్లు మాత్రమే విపణిలో దేశ విపణులలో చలామణి అవుతాయి. దాంతో చిన్న నోట్ల ద్వారా లక్షల రూపాయల లంచాలు ఇవ్వడమూ, తీసుకోవడమూ, ఆ తీసుకొన్న చిన్న నోట్లను ఉంచడానికి అవసరమయ్యే పెద్ద పెద్ద గోదాములు నిర్మాణమూ అసాధ్యం ఆవుతుంది. దీంతోపాటు లంచాల డబ్బును రవాణా చేయడానికి, పాకిస్తాన్ లేదా ఇతర పొరుగు దేశాల నుంచి కల్తీ కరెన్సీని భారత్‌లోకి చొప్పించడానికి పెద్ద పెద్ద ట్రక్కులు లేదా రైలుబండ్లను వినియోగించవలసి వస్తుంది. ఇది ఎన్నటికి సాధ్యపడదు. అందువలన అవినీతి, నల్లధనం, సంపూర్ణంగా పెద్దనోట్లు సృష్టించే సమస్యలని నిర్ధారణ అవుతోంది. పెద్ద కరెన్సీ దేశ విపణిలలో చలామణి కాకపోతే ఈ సమస్యలు స్వతహాగా తీరిపోతాయని అనుకోవచ్చు. నకిలీ కరెన్సీని దేశంలో చలామణి చేసి తీవ్రవాదులు ఆ డబ్బుతో ఆయుధాలు కొని తీవ్రవాదాన్ని వ్యాపింప చేస్తున్నారు. అందువలన పెద్ద కరెన్సీ నోట్లను ఉపసంహరించి తీవ్రవాదాన్ని అదుపు చేయవచ్చు. దీంతో నల్ల ధనం, అవినీతి, నకిలీ కరెన్సీ, తీవ్రవాదం ఈ నాలుగు సమస్యలను ఒకసారే నివారించవచ్చు.

6. భూసేకరణ శాసనాన్ని (ల్యాండ్ ఆక్విజేషన్ ఆక్ట్) పూర్తిగా సవరింపజేసి దేశంలో అన్నదాతలైన రైతులు భూమి హీనులుగా మారకుండా, వారు ఆత్మహత్యలు చేసుకోకుండా వారిని కాపాడుదాం. అత్యవసర పరిస్థితులలోను, అది కూడ జాతి ప్రయోజనాలకు సంభందించిన పనులకు మాత్రమే భూసేకరణ జరగాలి. పారిశ్రామికవేత్తలకు లబ్ధి చేకూర్చడానికి కోట్ల రూపాయల భూమిని కారుచవకగా లేక ఉచితంగా పెద్ద పెద్ద కంపెనీలకు ధారాదత్తం చేసే అవినీతికి అడ్డుకట్ట వేస్తాం.

7. గోహత్య నిషేధ శాసనం జారీచేసి భారతమాత నొసట అంటిన గోహత్యా కళంకాన్ని తుడిచివేద్దాం. పరస్పర మనోభావాలను గౌరవించడం కోసం కొన్ని అమాయక జీవుల మాంసం భుజించకుండా ఉండేందుకు మన తోటి దేశవాసుల్ని ప్రోత్సహిద్దాం. ఒక పందివంటి క్షుద్ర జంతువు మాంసం తినకపోవడం వలన మన మహమ్మదీయ సోదరులకు గౌరవసంతోషాలు కలుగుతాయి. అలాగే ఆవుమాంసం తినకపోతే కోట్ల కొద్ది భారతీయులకు (హిందువులు, సిక్ఖులు, జైన్లు, బౌద్ధులు, మొదలగువారు) గౌరవసంతోషాలు కలిగితే మన మహమ్మదియ సోదరులు కనీసం భారత్‌లో గోమాంసం తినమని సమిష్టిగా సంకల్పించుకోవచ్చు.

## (ఈ) అర్థవ్యవస్థ

1. రూపాయి విలువ తగ్గుదల అరికట్టేందుకు విధానాలు రుపొందించి అది డాలర్, పౌండ్‌లతొ దీటుగా ఉండేలా, అంటే ఆగష్టు 15, 1947 న ఉండినట్టుగా చేద్దాం.

2. స్వదేశీ ఆర్థిక వ్యవస్థని బలపరిచి ప్రతియేటా జరిగే లక్షల కోట్ల రూపాయల దోపిడిని అరికడదాం. దాంతో సహా స్వదేశీ ఆర్థిక వ్యవస్థని ప్రవేశ పెట్టి, అంటే ఇతర దేశాలకు ఎగుమతులు పెంపొందించి ప్రతి ఏటా కనీసం 20-30 లక్షల కోట్ల రూపాయల విదేశీ మారక ద్రవ్యం భారత్‌లోకి తెప్పించి దేశాన్ని సుసంపన్నం, వైభవప్రదం చేద్దాం.

3. గ్రామాన్ని కేంద్రంగా చేసుకొని దేశ అభివృద్ధి ప్రణాళికలను రుపోందించుదాం. దీని ప్రకారం ప్రతి గ్రామం ప్రతి ఏటా 3 కోట్లు అంటే, పంచవర్ష ప్రణాళిక క్రింద ఒక గ్రామం అభివృద్ధికి 15 కోట్ల రూపాయల ఖర్చు అయే ఏర్పాటుచేద్దాం. ఆ విధంగా ఒక జిల్లాలో ప్రతి ఏటా దాదాపు 2 వేల కోట్ల రూపాయలు అంటే ఒక పంచవర్ష ప్రాణాళిక క్రింద ఒక జిల్లాలో 10 వేల కోట్లు రూపాయలు వెచ్చింపజేద్దాం. మన ఆర్థిక వ్యవస్థ ఈ మాదిరిగా ఉంటే ఒక వ్యక్తి కూడా నిరుద్యోగిగా, అభావగ్రస్తుడిగా ఉండిపోడు. పూర్తిదేశం ఎటువంటి పక్షపాతం, బేధభావం లేకుండా అభివృద్ధి మార్గంలో పయనిస్తే, నక్సల్‌వాదపు వంటి సమస్యలు స్వతహాగా కడతేరిపోతయి. దేశంలో ఇప్పుడు నక్సల్‌వాదపు మంటల్లో దగ్ధమవుతున్న సూమారు 250 జిల్లాలు కూడా సుఖ సంతోషాలతో తులతూగుతాయి. సంపూర్ణ దేశంలో శాంతి, సంపన్నత, వైభవం రాజ్యమేలుతాయి.

4. దేశ బడ్జెటులో 20 శాతం డబ్బు ప్రభుత్వ వ్యవస్థ నిర్వహణకు, 80 శాతం డబ్బు దేశ అబివృద్ధి కార్యక్రమాలకు అనగా విద్యుత్, జలం, రహదారులు, ఆహారం, వస్త్రాలు, గృహాలు, విద్యా, ఆరోగ్యం, భద్రత వంటి మౌలిక సదుపాయాలను మెరుగు పరచడానికి ఖర్చు చేయిద్దాం. ఆ విధంగా భారత్‌ను అమెరికా, బ్రిటన్, జపాన్, కెనడా వంటి అభివృద్ధి చెందిన దేశాల వరుసలో నిలబెడదాం. భారతీయులు గర్వించదగ్గ భారత్‌ను నిర్మించడమే కాక యావత్ ప్రపంచం అత్యంత గౌరవభావంతో చూసే దేశంగా మనం భారత్‌ను తీర్చిదిద్దుదాం. ఇదే మన అందరి ముఖ్య ఆశయం.

మన ముఖ్య లక్ష్యం అందరి సమృద్ధి, అందరి గౌరవం. భారత సమృధి, భారత స్వాభిమానం. మనం గవర్నర్, రాజ్యసభ, శాసన మండలి వంటి రాజకీయ పదవులను సంస్థలను పునరవ్యవస్థీకరిద్దాం. కేంద్రంలో రక్షణ, రైల్వే, విదేశాంగ వ్యవహారాలు, ఆర్థిక వ్యవహారాలు, మానవ వనరులు, విమానయానం, వార్తా సాధనాలు, వ్యవసాయం,

జలవనరులు, జాతీయ రహదార్లు (భూతల రవాణా) దేశాంగ (హోమ్) వ్యవహారాలు, మొదలగు మంత్రిత్వ శాఖల అధికారాలను వికేంద్రీకరించి, రాష్ట్రాలకు అత్యధిక శక్తిసామర్థ్యాలు, సంపన్నత, బాధ్యత చేకూరేలా చూస్తాం. దీంతో బాటు లోక్‌సభ, శాసనసభలకు ఒకేసారి ఎన్నికలు జరిపించి కోటాను కోట్ల రూపాయలు వ్యర్థంగా ఖర్చు అవకుండా చూస్తాం.

రాజకీయాలను బాధ్యతాయుతం చేయడానికి ప్రధాన మంత్రి ఎన్నిక ప్రత్యక్షంగా దేశవాసులంతా చేసేలా రాజ్యాంగంలో సవరణ చేయిస్తాం. ఆ విధంగా కేంద్రంలో ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత కీలకమైన పదవిలో నున్న వ్యక్తి ఒక ప్రత్యేక వ్యక్తికి దాసుడు కాకుండా సంపూర్ణ దేశవాసుల ప్రయోజనాల కోసం ఆలోచించగలిగే పదాధికారిగా మసులుతాడు.

ఇప్పటి భారత్ దీనావస్థకు లేదా దిగుజారుతున్న విశ్వసనీయతకు నిదర్శనం, ప్రపంచలో అత్యంత చిన్నదైన దేశం కూడా వీసా లేకుండా మనని ఆ దేశంలో అడుగు పెట్టనీయదు. అదే అమెరికా పౌరులైతే బహుకొద్ది దేశాల మినహా మిగతా దేశాలన్నీ వారిని వీసా లేకుండా ఆ దేశాల్లో ప్రవేశించడానికి అనుమతిస్తున్నాయి.

5. ప్రతి గ్రామంలో ఒక చిన్న తరహా పరిశ్రమ, కొద్ది పాటి కుటీర పరిశ్రమలు, ప్రతి జిల్లాలో ఒక పెద్ద పరిశ్రమల వాడ ఏర్పాటు చేసి ప్రతి గ్రామాన్నీ, జిల్లానీ స్వయంసమృద్ధి అయేలా చేద్దాం. ఈ విధంగా దేశమంతటా 6 లక్షల 38 వేల 365 గ్రామాలలో ఒక కుటీర పరిశ్రమ, జిల్లాల్లో 600లకు పైగా పరిశ్రమ వాడలు ఏర్పాటు చేసి వాటి భద్రత, నిర్వహణలకోసం ప్రత్యేక చట్టాలు రూపొందిచుదాం. ఈ పరిశ్రమల నుంచి అదనపు ఉత్పాదన సాధించి ఎగుమతులను పెంపొందించుదాం. మనం ఈ స్వదేశీ ఆర్థిక విధానాన్ని అనుసరిస్తే భారత్ ప్రపంచంలో ఒక మహాశక్తిగా అవతరిస్తుంది. ప్రపంచీకరణ విధానాలవలన దేశానికి 100 లక్షల కోట్ల రూపాయాలకు మించి నష్టం వాటిల్లింది. స్వాంతంత్ర్యం తర్వాత 63 ఏళ్ళ వ్యవధిలో పౌండ్‌తో పోలిస్తే మన మారకద్రవ్యం 80 రెట్లు అవమూల్యనం చెందింది. అంటే స్వాతంత్ర్యం తర్వాతి ఈ 63 ఏళ్ళకు చెందిన ఆర్థిక విధానాలు మనని 80 ఏళ్ళు వెనక్కులాక్కుపోయాయన్న మట. మరి దీన్ని స్వాతంత్ర్యం అంటే దాసత్వం అని దేన్ని అంటారు ? ఈ 60 ఏళ్లల్లో ముఖాలు మారాయి కాని చరిత్ర, విధానాలు, వ్యవస్థలు మారలేదని అనిపిస్తుంది. ఇదివరకు విదేశీయులు దోపిడి చేస్తే ఇప్పుడు మన దేశీయుల మూలంగానే దేశం దోపిడికి గురవుతోంది. మనం మాత్రం మౌనంగా అంతా చూస్తూ ఈ దోపిడిని సహిస్తున్నాం. ఇక మీరంతా మేల్కొండి. చైతన్యవంతులు కండి. దేశంలో వ్యవస్థలను మార్చడానికి భారత్ స్వాభిమాన్ ఉద్యమంలో సంపూర్ణంగా సంఘటితమై మమేకమవండి.

6. ఇప్పుడు దేశ పరిస్థితి ఎంతగా దిగజారిపోయిందంటే చిన్న చిన్న సవరణలు, సంస్కరణలు పనికి రావు. సంపూర్ణ వ్యవస్థ (సిస్టమ్) ను మారిస్తే కాని లాభం ఉండదు, దేశం దుస్థితి కడతేరదు. అందువలన రండి, మనమంతా కలిసి కొత్త చరిత్రను సృష్టిద్దాం, భారత్ ను ప్రపంచంలోకల్లా అత్యంత మహాశక్తిగా మార్చుదాం. ఆంగ్లేయులకు, ఆంగ్లేయ పరిపాలనా యంత్రాంగానికి దాసులైన ఈ రాజకీయ పార్టీలు దేశానికి ఇప్పటికే తీరని నష్టం కలిగించాయి. ఇప్పటికైనా వీళ్ళ ఆటలు కట్టించి, నూతన చరిత్రను సృష్టించండి. రాజకీయ పార్టీల వద్ద దేశ సమగ్ర, సర్వాంగీణ అభివృద్ధికి విధానాలు లేనే లేవు. పైగా వాళ్ళ ఉద్దేశాలు కూడా మంచివి కాదు. కేవలం

మొహం చూపెట్టి ఒకడు వోటు అడిగితే మరొకడు కులం, మతం పేరిట అగ్గి రగిల్చి దేశాన్ని మంటలపాలు చేసి దేశాన్ని విచ్ఛిన్నం చేయడానికి కుట్ర పన్నుతున్నాడు. అందుకే ముందుకు వచ్చి భారత్ స్వాభిమాన్ అనే ఈ పవిత్ర ఉద్యమంలో చేరండి.

7. దేశంలో విధానాలను, వ్యవస్థలను మార్చడానికి లోక్‌సభలో వోట్లను సంఘటితం చేయడానకి మాతోబాటు నిలబడండి. కేవలం మంచిగా ఉంటేనే ప్రయోజనం ఉండదు. ప్రజాస్వామ్యంలో విధానాలను, చట్టాలను రూపొందించే హక్కు లోక్‌సభకు, ప్రభుత్వానికి, శాసన సభలకు మాత్రమే ఉంది. లోక్‌సభ, ప్రభుత్వం జాతి ప్రయోజనాల కోసం సరైన విధానాలను, చట్టాలను రూపొందించకపోతే తప్పుడు విధానాలు, వ్యవస్థలు, చట్టాల అధీనంలో మనం బానిసల్లా బ్రతకవలసివస్తుంది. దేశ విధానాలు, చట్టాలు మాత్రమే దేశాన్ని మహోన్నత దేశంగానో లేదా నికృష్ట దేశంగానో మారుస్తాయి.

## ఉ) వ్యవసాయ వ్యవస్థ

1. మన దేశంలో ప్రతి రైతు కమతానికి సాగునీరు, అభివృద్ధి పరిచిన విత్తనాలు, ప్రాకృతిక క్రిమి సంహారక మందులు, హానిరహిత ఉచ్చశ్రేణి, దిగుబడి పెంపొందించే ఎరువులు సరఫరా చేస్తాం. దీని కోసం గ్రామంలో గోసంపదను, పశుసంపదను రక్షించుకోవలసి ఉంటుంది. దీని వలన దేశానికి అన్నదాతైన రైతు, స్వదేశీ ఆర్థిక వ్యవస్థ ద్వారా దేశ నిర్మాతలైన చేతిపని కార్మికులు, శ్రామికులు, సుఖంగా, సంతోషంగా, సంపన్నంగా ఉంటారు. స్వాతంత్ర్యం తర్వాత 63 ఏళ్ళల్లో అత్యంత అవమానానికి, దారిద్ర్యానికి, అసహాయానికి గురైన వాళ్ళు రైతులు, చేతిపని కార్మికులు, శ్రామికులు. దీనికి కారణం మన తప్పుడు విధానాలు, చట్టాలు. స్వదేశీ ఆర్థిక వ్యవస్థ, స్వదేశీ వ్యవసాయ వ్యవస్థ ద్వారా మనం వాళ్ళకు సుఖసంతోషాలు, సంపన్నత కల్పించడమే కాక స్వాభిమానంతో జీవించే హక్కు కూడా కల్పిస్తాం. విషపూరితమైన వ్యవసాయం, కాలుష్యం వలన కోట్లమంది కాన్సర్, టీబీ, కీళ్ళ వాతం, హృదయ రోగాలు, మధుమేహం, అధిక రక్తపోటు, స్థూలత్వం, ఉబ్బసంవంటి ప్రాణాపాయ రోగాలకు గురవుతున్నారు. సంపూర్ణ దేశవాసులకు మనం ఆరోగ్యం చేకూర్చుదాం, మహమ్మారిలా వ్యాపిస్తున్న ఈ రోగాలను అన్ని విధాలా అరికడదాం.

2. సాంప్రదాయిక పద్ధతులను అవలంబించి జలనిర్వహణ (వాటర్ మేనేజమెంట్) దిశగా పయినిస్తాం. ఆ విధంగా ఆరోగ్యకరమైన, లోపరహిత, కార్యసాధక, శాస్త్రీయ జలనిర్వహణ విధానానికి రూపకల్పన చేస్తాం. ముఖ్యంగా వర్షపు నీటిని నిలవచేసి, భూగర! ్భనీటి మట్టం పెరిగేలా ప్రతి నీటి చుక్కను భూమాత కడుపులో యింకేలా చేస్తాం. ఇప్పుడు 90 నుంచి 99 శాతం వర్షపునీరు సముద్రంలో కలిసిపోతుంది. ఒక చోట వరద వస్తే మరొచోట కరువు సంభవించి యావత్ దేశాన్ని అతలాకుతలం చేస్తుంది. మనం వరద, వరుపు సమస్యలకు సమాధానం కొనుగొంటాం. సమయం ఉండగా మనం కార్యసాధకమైన జలవిధానాన్ని రూపొందించక పోతే దేశంలో దాదాపు యుద్ధం జరిగే పరిస్థితి నెలకొన వచ్చు. మనం జలనిర్వహణ విధానాన్ని సరిగ్గా అమలు చేస్తే ఆహారధాన్యాలు, పప్పుదినుసులు, వంటనూనెలు, పాలు ఇత్యాది వస్తువుల విషయంలో స్వయంసమృద్ధి సాధించవచ్చు. దాంతోబాటు ఇతర దేశాల ఆహార అవసరాలను తీర్చే సామర్థ్యాన్ని సాధించి మన దేశ ఎగుమతులను పెంపొందించి దేశ ఆర్థిక

స్థితిని పటిష్టం చేస్తాం. వ్యవసాయం పరిశ్రామీకరణ, ఆహారధాన్యాల పరిష్కరణ (ప్రాసెసింగ్), పంటల మూల్య నిర్ధారణ వంటి విషయాలలో సరికొత్త, సమంజసమైన విధానాన్ని రూపొందిస్తాం. దానివలన వ్యవసాయం గిట్టుబాటు కాని వృత్తిగా కొనసాగదు. గ్రామాలనుంచి జనం వలస వెళ్ళే అవసరం కాని రైతులు ఆత్మహత్యలకు పాల్పడే ప్రమాదం కాని ఉండదు.

## దేశ దుస్థితికి, తప్పుడు విధానాలకు ఎవరు బాధ్యులు?

1. ఆత్మన్యూనతాభావం, స్వాభిమానహీనత, క్షుద్ర ఆలోచనా ధోరణులకు లోనైన మన రాజకీయ నాయకుల దృష్టిలో మనం ఆంగ్లేయులకంటె మేలైన విద్యావ్యవస్థ, ఆరోగ్యవ్యవస్థ, శాసనవ్యవస్థ, ఆర్థికవ్యవస్థ మొదలగునవి రుపొందించలేము. స్వాతంత్ర్యానికి 63 ఏళ్ళ తర్వాత కూడా, స్వతంత్ర భారత్‌లో మనం ఇంకా ఆంగ్లేయ పాలనా వ్యవస్థనే కొనసాగిస్తున్నాం. అంటే మనని దోచుకోవడానకి, బానిసలుగా ఉంచడానికి ఆంగ్లేయులు రూపొందించిన విధానాలను ఆధారం చేసుకొని ప్రస్తుత విధానాలను రచించాం అని అనుకొవచ్చు. ఇదే మన దేశంలో కొనసాగుతున్న దుస్థితికి, పేదరికానికి, నిరుద్యోగితకు, ఆకలికి, అభావానికి, అవిద్యకి, కారణం. ఇది మన అమరవీరులు దేశానికి అర్పించిన నెత్తురును అవమానంచినట్టే. ప్రజాస్వామ్య పరిపాలనా వ్యవస్థలో దేశం సంపన్నత, దారిద్ర్యం లేక దుస్థితికి ముఖ్య కారణం అక్కడి ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలు, చట్టాలు. ఎందుకంటే యావత్ దేశం తప్పనిసరిగా ప్రభుత్వం నిర్ధారించిన విధానాలు, చట్టాలకు అనుగుణంగా నడవవలసి ఉంటుంది. మన విధానాలు, చట్టాలు, మంచివైతే మన దేశానికి ఈ దుస్థితి కలిగి ఉండేది కాదు !

2. స్వాతంత్ర్యం తర్వాత ఈ 63 ఏళ్ళలో ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు, వాటి ఉద్దేశాలు, అవినీతి, దోపిడిలను చూసి దేశభక్తులు, నిజాయితీపరులు, కర్తవ్యనిష్ఠులు అయిన వ్యక్తుల మనసుల్లో ప్రభుత్వాన్ని నడిపేవారన్నా, విధానాలను రూపొందించేవారన్నా, అవినీతి ద్వారా దేశాన్ని దోపిడి చేసే ఈ నేతలన్నా, రాజకీయాలన్నా ద్వేషం పుట్టుకొస్తోంది. మంచివాళ్ళు, నీజాయితీపరులు అసహనంతో రాజకీయాలను ఉపేక్షిస్తున్నారు. పరిస్థితి ఇలా ఉండడం వలన అవినీతిపరులు, నిజాయితీహీనులైన నేతల దుస్సాహసం మితిమీరుతోంది. వాళ్ళు నిరంకుశంగా దేశాన్ని దోపిడిచేస్తున్నారు. దేశ విధానాలను మార్చడానికి వారివద్ద తీరికా లేదు, ఉద్దేశ్యమూలేదు, అటువంటి దృక్కోణమూలేదు. అది పట్టించుకునే చింత అంతకంటే లేదు. అత్యధిక రాజకీయ నేతలకు దేశం గురించి సమంజసంగా ఆలోచించి విధానాలు రూపొందించే యోగ్యతే లేదు.

3. రాజకీయాలలోనేకాదు, జీవితంలోనూ, ప్రపంచంలో ప్రతి రంగంలోనూ విశ్వాసం చాలా అవసరం. ముందుగా ఒక వ్యక్తి పట్ల యావత్ దేశావాసులకు విశ్వాసం కలగడం చాలా కష్టం. అటువంటిది ఒక వ్యక్తి దేశంలో కోట్లకోలది మనుషుల విశ్వాసం చూరగొని అధికారంలోకి వచ్చినా, ఆ వ్యక్తి ఈ అవినీతిపరమైన వ్యవస్థను, తప్పుడు విధానాలను మార్చాలనే సవాలును చేపట్టడం మరింత కష్టం. ఎందుకంటే అవినీతి మార్గంగా దేశాన్ని క్రూరంగా, నిర్దాక్షిణ్యంగా దోపిడి చేసిన ఈ అవినీతిపరులు ఆర్థికంగా అత్యంత శక్తిసంపన్నులయ్యారు. ప్రతిష్ఠగల ఆ వ్యక్తి అధికారంలోకి వచ్చాక ఎటువంటి అపాయకరమైన చర్య తీసుకొవడానికీ లేదా ఆ శక్తి సంపన్నులను సవాలుచేసి తన గౌరవన్ని పణంగా పెట్టాడానికీ రాజీపడదు. స్వాతంత్ర్యం వచ్చిన 63 ఏళ్ళ తర్వాత కూడా మన దేశంలో పేదరికం, ఆకలి, అవిద్య, అభావం మొదలగు అరిష్టాలు రోజురోజుకూ వృద్ధి చెందుతున్నాయంటే ఈ

మూడు కారణాలవలననేనని నాకు అనిపిస్తోంది. ప్రభుత్వం ఎంత వేధించినా, దోపిడి చేసినా, లంచాలు గుంజినా, త్రొక్కినా, మట్టినా కొద్దిమంది మాత్రం స్వయంకృషితో అభ్యున్నతి చెందుతున్నారు. వాళ్ళవలనే ఈ దేశంలో కాస్త అభివృద్ధి, ఆశ, విశ్వాసం, కాంతి తళుక్కుమంటున్నాయి. లేకపోతే అవినీతిపరులు దేశాన్ని సర్వానాశనం చేసేందుకు ఏ ఒక్క అవకాశాన్ని కూడ వదలలేదు.

**2. ఈ ఉద్యమాన్ని నేనెందుకు ప్రారంభించాలి ?**

నేను నా ప్రతిష్ఠనంతటినీ పణంగా పెట్టి లేదా ప్రపంచం ఏమంటుందని లెక్కచేయకుండా ఈ అసంఖ్యాక అవినీతిపరులు, అక్రమధారులు, కండబలంపెంచుకున్న వ్యక్తులకు సవాలు విసిరాను. అవినీతికి అలవాలమైన ఈ రాజకీయ వ్యవస్థలు, విధానాలను మార్చడానికి నేను ఏకపక్షంగా సంకల్పించుకున్నాను. దీంట్లో చెప్పవలసిన నిజం ఏమిటంటే ఈ ఉద్యమం ఎవరికి వ్యతిరేకంగా తిరుగుబాటుకాదు, విప్లవం కాదు, అలజడి కాదు. నేను దేశం పట్ల నా కర్తవ్యంగా, బాధ్యతగా, జాతి ధర్మంగా ఈ ఉద్యమాన్ని చేపట్టాను. నా ఆశయం దేశ విధానాలను, చట్టాలను బాగు చేసి పేదరికం, అభావం, నిరుద్యోగిత, అవిద్య, అవినీతి లేని శక్తిమంతమైన భారత్‌ను నిర్మాణం చేయాలని.

కాని ప్రభుత్వాలను నిర్వహించేవారిలోనూ, దేశ విధానాల రూపకల్పనకు బాధ్యులైన వారిలోనూ ఉన్న పలువురు అవినీతిపరులైన నేతలు, అక్రమాలకు పాల్పడే నేతలు ఈ ఉద్యమం తమకు విరుద్ధంగానే బైలుదేరిందని భావిస్తారు. ఐనప్పటికీ దేశభక్తి, నిజాయితీ గల నేతలూ, దేశంలో కోట్లకొలది జనం నాతో సమంగా నిలబడతారనీ, చివరకు విజయం మనకే దక్కుతుందని నేను నమ్ముతున్నాను.

విజయం సత్యాన్నే వరిస్తుంది. జయం ధర్మం వెంటే ఉంటుంది. అసత్యం, అధర్మం, పాపం, అన్యాయం, ఎల్లప్పుడు పరాజయంపాలే అవుతాయి కూడా. గతంలో కృష్ణ భాగవానుడు చెప్పాడు.

**కాలోఽస్మి లోకక్షయకృత్ ప్రబుద్ధో లోకాన్ సమాహర్తుమిహ ప్రవృత్తః**
**ఋతేఽపిత్వాం న భవిష్యంతి సర్వే యేఽవస్థితాః ప్రత్యనీకేషు యోద్ధాః (గీతా..11/33)**
**తస్మాత్ త్వముత్తిష్ఠ యశో లభస్వజిత్వా శత్రూన్ భుంక్ష్వ స్వరాజ్యం సమృద్ధమ్**
**మయైవైతే నిహితాః పూర్వమేవ నిమిత్తమాత్రం భవ సవ్యసాచిన్ (గీతా..11/33)**

అర్జునా! ఈ పాపులు తమ పాపాల వలన స్వతహాగానే చనిపోబోతున్నారు. నువ్వు ఈ పని చేయకపోయినా, ఈ పాపానికి అంతం సునిశ్చితమే. అందువలనే నువ్వు లేచి యశస్సు అర్జించుకో. నువ్వు ఈ పాపాన్ని అంతమొందించే సౌభాగ్యాన్ని చేపట్టకపోతే ఈ సౌభాగ్యం మరొకళ్ళపరమవుతుంది.

అందుకే ఈ భ్రష్టుపట్టిన వ్యవస్థ, తప్పుడు విధానాలు, అవినీతి అంతమొందుతాయని నాకు నూటికి నూరుపాళ్ళు విశ్వాసం ఉంది. మనం చొరవ తీసుకోకపోతే ఈ పాపాన్ని అంతమొందించే సౌభాగ్యం మనకు దక్కదు. ఈ సౌభాగ్యం, యశస్సు మనకే దక్కుతుందని సంకల్పించుకుని ఈ ఉద్యమంలో మన జీవితాన్ని ఆహుతిగా సమర్పించాలి. స్వాభిమాన్ ఉద్యమంలో ఔచిత్యం ఒకటే. పురుషోత్తముడైన శ్రీరాముడు, యోగేశ్వర శ్రీకృష్ణుడు, మహర్షి వశిష్ఠుడు,

మహర్షి విశ్వామిత్రుడు వంటి మన పూర్వీకులు ఎల్లప్పుడు పాపం, అన్యాయం, అధర్మం అసత్యాన్ని తీవ్రంగా విరోధిస్తూవచ్చారు. ఆ మాటకొస్తే అన్యాయం, పాపాన్ని విరోధించి వాటిని నాశనం చేయడం తప్పిస్తే మన అరాధ్య మహాపురుషులంతా చేసిన పని ఏమిటి ?

పాపాన్ని విరోధించడమే కాదు, వారు దాన్ని పరాజయంపాలు చేశారు. వాళ్ళు పాపాన్ని మట్టుపెట్టడం వలనే భగవాన్, యోగేశ్వర్, పురుషోత్తముడు, ఋషి, ముని లేదా మహాపురుషుడు అని అనిపించుకున్నారు. అందువలన మన ధర్మం, బాధ్యత లేదా కర్తవ్యం ఏమిటంటే ఇప్పుడు దేశంలో సాగుతున్న అవినీతి, దోపిడి, పాపం, అన్యాయం, అధర్మం విరుద్ధంగా సంఘటితమై, ఏకాభిప్రాయంతొ పోరాటం సలిపి, ఈ పాపాన్ని పరాజయంపాలు చేద్దాం. అవినీతిని రూపుమాపుదాం. శక్తిసంపన్నమైన భారత్‌ని నిర్మించి పేదరికం, ఆకలి, ఆభావం, అవిద్య, అంధకారలలో మగ్గుతున్న 84 కోట్లకుపైనున్న భారతీయుల జీవితాల్లో కూడా ఆనందం, సుఖసంపదలు, శక్తి, గౌరవాలు, విలసిల్లేలా చేద్దాం. శక్తిమంతమైన భారత్‌ను నిర్మించడానికి ధనమ్, దేహమ్, మనమ్, జీవమ్ ఆహుతులుగా సమర్పిద్దాం. ఈ శరీరం కూడా ఈ దేశం ఇచ్చినదే కదా! ఈ శరీరం దేశానికి పనికొస్తే అంతకంటే అదృష్టం ఏంముంటుంది? చివరగా శ్రీరాముడు, శ్రీకృష్ణుడు, మహర్షి దయానంద్, మహర్షి అరవింద్, నేతాజీ సుభాష్ చంద్రబోస్, మహాత్మాగాంధీ, తిలక్, గోఖలే, పండిత్ రాంప్రసాద్ బిస్మిల్, అష్ఫాక్ ఉల్లా, రాణీ లక్ష్మీబాయి, రాణీ చెన్నమ్మ వంటివారు చేసింది మంచిదైతే మనము చేసిందీ మంచిదే !

నేను ఒక ఎదురు ప్రశ్న అడుగుతున్నా. మనం ఈ పాపాన్ని ఎందుకు విరోధించకూడదు ? విరోధించకపోతే ఏంచేయాలి ? మనం అంతా కలిసి దేశంలో విధానాలను సరిచేయగలిగితే ఎందుకు సరిచేయకూడదు ? మనమంతా దేశంలో కోట్ల జనాభా యొక్క దారిద్ర్యం, అవిద్య, అకలి, అభావం, దోపిడీలను నిర్మూలించగలిగితే ఎందుకు నిర్మూలించకూడదు. మనమంతా కలసి దేశంలో అవినీతిని కడతేర్చి సుసంపన్న భారత్‌ను నిర్మంచగలిగితే మనం ఎందుకు నిర్మించకూడదు ? అధర్మం, అన్యాయాలకు విరుద్ధంగా ధర్మయుతమైన, జ్ఞానయుతమైన పోరాటం చేయడం, అధర్మాన్ని, అన్యాయాన్ని నిరసించడం మన కర్తవ్యం, భాధ్యత.

## ఒక సాముహిక భయం

భారత్‌స్వాభిమాన్ లక్ష్యం, ఉద్దేశం, విధానాల గురించి విన్నాక జనం అంటూంటారు. “బాబా ! నువ్వు చెప్పేది అంతా సబబుగానే ఉంది. మేం భారతీయులం కోరుతున్నది కూడా ఈ పని స్వాభిమాన్ చేయాలనే !” అటువంటప్పుడు నేను ప్రశ్నిస్తున్నది నువ్వు ఎందుకు భయపడుతున్నావు అని ?

1. బాబా ! ఈ అవినీతిపరులు, నిజాయితీహీనులు, మీ జీవితానికి, ప్రాణాలకే ముప్పు కలిగించవచ్చు. మేము మిమ్మల్ని కొల్పోదల్చుకొలేదు.

2. వాళ్ళంతా కండబలంగల వాళ్ళు. వాళ్ళవద్ధ ఊహించనంత ధనం ఉంది. వాళ్ళు గూండాలు, పాపులు, నిర్దయులు. వాళ్ళేమైనా చేయవచ్చు.

3. వాళ్ళు మీ చరిత్రకు సంబంధించి కుట్ర పన్ని మీపై లేనిపోని అరోపణలు చేయవచ్చు. లేదా చట్టపరమైన చిక్కుల్లో చిక్కించి మిమ్మల్ని అపకీర్తిపాలు చేసే క్షుద్ర ప్రయత్నం చేయవచ్చు. ప్రభుత్వాలకు అంతులేని శక్తి ఉంటుంది. దాన్ని దురుపయోగించి మిమ్మల్ని అపకీర్తిపాలు చేయడానికి, మమ్మల్ని అణిచివేయాడానికి విఫలయత్నం చేయవచ్చు. లేదా అసత్య కేసులు పెట్టి, కఠినమైన సెక్షన్‌లు విధించి మీ ప్రతిష్ఠను భంగపరచవచ్చు.

## సమాధానం

పాపులు శారీరకంగా, మానసికంగా, ఆలోచనాపరంగా, జీవితపరంగా ఎంత బలహీనులుగా మారుతారంటే అంత శక్తి ఉండి కూడా దుర్బలులై తాము చేసిన పాపాల క్రింద నలిగి చనిపోతారు. వాళ్ళు ఎప్పుడు ఏ పుణ్యాత్ముడిని చంపలేరు. మచ్చుకి రావణుడు, కంసుడు, దుర్యోధనుడు, శిశుపాలుడు మొదలగువారు భగవాన్ శ్రీరామ్‌కి కాని యోగీశ్వర్ శ్రీకృష్ణుడికి కాని ఏ హానీ చేయలేకపోయారు. శక్తి, ఐశ్వర్యం, సంఖ్యాబలంలో మాత్రం రావణుడు, కంసుడు సాటిలేని వారే కదా !

వాళ్ళు మహాపురుషులనీ లేదా భగవంతుళ్ళనీ, మీరు సన్యాసి లేదా మానవమాత్రులే కదా అని నాతో అనవచ్చు. ఔను నేను భగవంతుడిని కాను కాని నన్ను ఈ పనికే ఆ దేవుడు పుట్టించాడు. నేను ఈశ్వరుడి అమృత పుత్రుడిని. నేను ఈ పాపుల చేతిలో చనిపోను. ఐనప్పటికీ మీకు సంతృప్తి కలగకపోతే, చివరకు మీ అందరి శక్తి, దేశంలో 115 కోట్ల జనం శక్తి నాతో ఉంటే శక్తి, సంపత్తి, సంఖ్యాబలంలో మనమంతా వాళ్ళకు తక్కువ తూగం, వాళ్ళకు మించే తూగుతాం. ఈ పాపులు నా జీవితాన్ని అంతమొందించలేరు. పైగా అలా ఆలోచించే వాళ్ళే స్వతహాగా వాళ్ళ పాపాల మూలంగానే అంతమైపోతారు.

--- :::: ---

**భారత్ స్వాభిమాన్ (న్యాస్)**
పతంజలి యోగ్‌పీఠ్ హరిద్వార్ (ఉత్తరాఖండ్)
ఫోన్ : 01334-240008, 244107, 246737
ఫాక్స్ : 01334-244805, 240664
ఈమెల్ : email :divyayoga@rediffmail.com

**భారత్‌స్వాభిమానరాష్ట్రకార్యాలయం(ఆంధ్రప్రదేశ్)**
301, ప్లాట్ నెం.22, చంద్రగిరి కాలని,
తిరుమలగిరి, ఆర్.టి.ఎ. ఆఫీస్ దగ్గర, సికింద్రాబాద్ - 500 015.
ఫోన్ : 040-27740065, 27740091
email :bharatswabhiman.ap@gmail.com
www.bharatswabhimanap.com